31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 04 అక్టోబర్ 2025 పేజీలు : 8

## మహాత్మా గాంధీ సిద్ధాంతాలను ఆచరించాలి

◆జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 3 :** మహాత్మా గాంధీ సిద్ధాంతాలను ఆచరించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. ప్రపంచానికి అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాలు అందించిన మహనీయుడు, జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు గురువారం కలెక్టరేట్లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్ర పటానికి పూలు సమర్పించి, ఘన నివాళు లర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ గాంధీ సిద్ధంతాలు, ఆశయాలను అందరూ ఆచరించాలని, ఆ మహనీయుని దేశానికి చేసిన సేవలను గుర్తుచేస్తూ కొనియాడారు.దేశానికి

2లో

## ఘనంగా దసరా వేడుకలు

◆ఆలయాల్లో భక్తుల రద్దీ

◆మంత్రి అడ్లూరి ప్రత్యేక పూజలు

◆మంగళ హారతులతో మహిళల స్వాగతం



**చురకలువిలేకరి, ధర్మపురి, అక్టోబర్ 3 :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన ధర్మపురి క్షేత్రంలో దసరా పండుగ వేడుకలు గురువారం అత్యంత వైభవంగా జరిగాయి.ధర్మపురి పట్టణం తో పాటు మండలం లోని వివిధ గ్రామాల్లో దసరా పండుగ ఘనంగా జరుపుకున్నారు. గురువారం ఉదయం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి ఆడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక పూజలు జరిపారు. అదేవిధంగా భక్తులు స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. సాయంత్రం వేళలో మంగళ వాయిద్యాల మధ్య స్వామివారిలను సేవలపై ఆసీనులు గావించి శమీ వృక్షం వద్దకు తీసుకువచ్చి స్వామివారికి శమి పూజలు నిర్వహించి ఆయుధ పూజలు జరిపారు. పూజల అనంతరం ఆయుధ పూజల భాగంగా ధర్మపురి సర్కిల్ ఇన్స్పెక్టర్ రామ్ నర్సింహారెడ్డి ఎస్సై ఉదయ్ కుమార్ లు గాలిలో మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వేడుకలలో పాల్గొని పూజలు చేశారు. మంత్రి అడ్లూరి స్వామి వారి సేవలను మోసి స్వామి వెంట నడిచారు.స్వామివార్లకు దారి పొడవునా మహిళలు భక్తులు



మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు బస్టాండ్ వద్ద ఏర్పాటుచేసిన రావణాసురుని దహనం చేసి వేడుక జరిపారు. ఆలయ చైర్మన్ జక్కు రవీందర్ ఆలయ కార్య నిర్వహణ అధికారి సంకటాల శ్రీనివాస్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సంఘం పట్ల దినేష్ డిఎస్పి రఘు చందర్ ధర్మపురి పట్టణ పుర ప్రముఖులు ఆలయ ధర్మకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## కేంద్రీయ విద్యాలయం మంజూరు హర్షణీయం

◆మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 3 :** జగిత్యాల రూరల్ మండలంలోని చల్ గల్ గ్రామం వద్ద కేంద్రీయ విద్యాలయాన్ని కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయడం హర్షణీయమని మాజీ మంత్రి టి.జీవన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఇటీవలే కేంద్ర ప్రభుత్వం కేంద్రీయ విద్యాలయాలను మంజూరు చేయగా, తెలంగాణ రాష్ట్రానికి నాలుగు కేంద్రీయ విద్యాలయాలు మంజూరు చేసిందని, అందులో జగిత్యాలకు ఒకటి మంజూరు చేయడం హర్షణీయమన్నారు. కేంద్రీయ విద్యాలయం మంజూరుతో ఉద్యోగుల పిల్లలకు నాణ్యమైన విద్యబోధనతో పాటు విద్యార్థులకు సిబిఎస్ఈ సెలబస్ అందుబాటులో వస్తుందని, దీంతో జాతీయస్థాయిలో జరిగే పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అవకాశం లభిస్తుందన్నారు. జిల్లాలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుతో జిల్లా కేంద్రంలో విధులు నిర్వర్తించే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగుల పిల్లలతో పాటు స్థానికులకు ప్రాధాన్యతతో ఒకటో తరగతి నుండి ఇంటర్మీడియేట్ వరకు ఆంగ్ల మాధ్యమంలో విద్యా సౌకర్యాలు కల్పిస్తూ, జగిత్యాల ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన బోధన అందుబాటులోకి తీసుకవచ్చిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ముదురుతున్న ఈటెల బండి వర్గపోరు





**కోరెం సుధాకర్ రెడ్డి చురకలు ప్రతినిధి హుజురాబాద్**

స్థానిక సంస్థల ఎన్నికలు రానున్న నేపథ్యంలో హుజురాబాద్ నియోజక వర్గం బిజెపి పార్టీలో బండి సంజయ్ ఈటల రాజేందర్ వర్గాల మధ్య పోరు రోజురోజుకు తీవ్రమవుతోంది. బండి సంజయ్ కేంద్రమంత్రిగా ఉండగా.. ఈటెల మల్కాజిగిరి ఎంపీగా ఉన్నారు. అయితే గతంలో సుదీర్ఘకాలం హుజురాబాద్ ఎమ్మెల్యేగా పనిచేసిన ఈటెల ఇక్కడ కూడా తన పట్టును కొనసాగించే ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ బండి సంజయ్ వర్గానికి ఇది ఇష్టం లేనట్టుగా తెలుస్తోంది. ఇటీవల ఈటల రాజేందర్ స్థానిక నియోజక వర్గంలో పర్యటించి.. స్థానిక ఎన్నికల్లో తప్పకుండా పోటీకి సిద్ధం కావాలని గెలవాలని కోరినట్లు తెలుస్తోంది. ఒకవేళ తన అనుచరులకు బిజెపి అధిష్టానం టికెట్లు ఇవ్వకపోతే వేరే పార్టీ నుండి టికెట్లు ఇప్పిస్తా అని ఈటల చెప్పినట్టు.. పేర్కొంటూ బండి సంజయ్ అనుచరులు అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్టు తెలుస్తోంది. గత పార్లమెంటు ఎన్నికల్లో 8 స్థానాలు గెలుచుకున్న బిజెపి రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో అధికారంలోకి వస్తామని చెబుతోంది.ఇప్పటికే ఈటల రాజేందర్ సీఎం అభ్యర్థిగా ప్రాజెక్ట్ అయ్యేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇది బండి సంజయ్ వర్గానికి మింగుడు పడడం లేదు. వీహెచ్పీ, ఆర్ఎస్ఎస్ నుండి వచ్చి బిజెపిలో కొనసాగుతున్న సీనియర్లు ఈటెల వర్గాన్ని చిన్నచూపు చూస్తున్నారని ప్రచారం ఉంది. స్థానిక ఎన్నికల్లో కీలక భూమిక పోషించాలని ఈటెల వర్గం భావిస్తోంది. తద్వారా తమకు వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో మంచి ప్లాట్ఫామ్ క్యాడర్ ఉంటుందని ఆయన వర్గం భావిస్తుంది.ఏది ఏమైనా మల్కాజిగిరి ఎంపీగా ఉన్న ఈటెల హుజురాబాద్లో తన పట్టును కొనసాగించాలని భావించడం, బండి సంజయ్ వర్గం దీనికి అడ్డుకట్ట వేసే ప్రయత్నాలు చేయడం, ఈటలపై చర్యలు తీసుకోవాలని అధిష్టానానికి ఫిర్యాదులు చేయడం స్థానిక రాజకీయ వర్గాల్లో ఆసక్తిని రేపుతోంది.

## మహాత్మా గాంధీజీ మార్గం అనుసరణీయం

◆జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 3 :** మహాత్మా గాంధీజీ మార్గం అనుసరణీయమని జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. మహాత్మాగాంధీజయంతి వేడుకలను గురువారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్పీ అశోక్ కుమార్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ గాంధీజీ సూచించిన శాంతి, అహింస,సత్యం మార్గంలో ముందుకు సాగాలని,గాంధీ సన్మార్గంలో ప్రయాణిస్తూ నమ్మిన సిద్ధాంతాలను విలువలను నిబద్ధతతో ఆచరించడం వల్ల ఆయన కీర్తి ప్రతిష్టలు విశ్వవ్యాప్తం అయ్యాయన్నారు. స్వాతంత్రం కోసం గాంధీజీ చేసిన సేవలు మరువలేని వన్నారు.భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్యం అందించడం కోసం చేసిన పోరాటానికి గాంధీజీ ఎంచుకున్న శాంతి, అహింస మార్గం భారతీయులకే కాదు.. యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందన్నారు. దేశ అభివృద్ధి కోసం నిస్వార్థంగా మన మందరం సేవలు అందించాలని, ఆయన ఆశయాల సాధనకు మనం దరం కృషి చేయాలని అన్నారు. గాంధీజీ జీవితం అందరికీ స్ఫూర్తి దాయకమని ఆయన ఆశయాలను కొనసాగించడమే మున ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు.ఈ కార్యక్ర మంలో ఎస్బి ఇన్స్పెక్టర్ అరిఫ్ అలీ ఖాన్, ఆర్లు కిరణ్ కుమార్, సైదులు, ఎస్ ఐలు, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ సిద్ధాంతాలను ఆచరించాలి



**మొదటి పేజీ తరువాయి...**స్వతంత్ర్యం రావడానికి అహింస, శాంతి సిద్ధాంతాలను ఆయుధాలుగా చేసుకుని దేశ ప్రజలను స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొనేలా ఉపన్యాసలిస్తూ, పాదయాత్రలు చేస్తూ దేశ స్వతంత్ర పోరాటంలో ముఖ్య పాత్ర పోషించిన ఆ మహనీయున్ని నిత్యం స్మరించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, డిడబ్ల్యువో నరేష్, జిల్లా బి.సి సంక్షేమ శాఖ అధికారిణి సునీత, ఏ.వో హకీమ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి అండగా నిలిచిన స్నేహితులు

**-రూ. 1లక్షా 25 వేలు ఆర్థిక సాయం**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 3 :** తామంతా చదువుకున్నప్పటి చిన్ననాటి మిత్రుడు ఇటీవల అకాల మరణం చెందగా మృతుని కుటుంబానికి తోటి స్నేహితులు అండగా నిలిచారు. పెద్దపల్లి మండలం రాంపల్లి గ్రామానికి చెందిన సాగర్ రావు వారం క్రితం అకాల మరణం చెందాడు. గతంలో సాగర్ రావు భార్య కూడా మృతి చెందింది. దీంతో వారి పిల్లలు కష్టాల్లో ఉన్నారని తెలుసుకున్న పెద్దపల్లి ట్రినిటీ పాఠశాలలో 2004 లో 10వ తరగతి చదివిన సాగర్ రావు బ్యాచ్ స్నేహితులు అతని కుమారుడుకి ఆర్థిక సాయం అందించారు. రూ. 1 లక్షా 25 వేలు ఫిక్సెడ్ డిపాజిట్, 75 కిలోల బియ్యం శుక్రవారం పంపిణీ చేశారు. జిన్నా రమణారెడ్డి సాగర్ రావు కుమారుడికి 10 వ తరగతి వరకు పూర్తిగా అయ్యే ఖర్చు మొత్తం భరిస్తామని ఉదారత చాటుకున్నాడు. సాగర్ రావు తమ్ముడు కోదాటి శ్రీనివాస్ సాగర్ రావు కుటుంబానికి సహకరించిన అందరు మిత్రులకు పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మిత్రులు జిన్నా రమణారెడ్డి, బండి అనిల్, సయ్యద్ అబ్బు నసీబ్, అజయ్, జహీర్, తూముల మహేష్, శ్రీకాంత్, అభ్యుదేవ్, హరికిరణ్, సుకుమార్, రమేష్, సజ్జు, సంపత్, సుజిత్ ఎస్ఐ, తాజ్, 10వ తరగతి బ్యాచ్ మిత్రులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కొప్పులను కలిసిన వెల్గటూర్ బిఆర్ఎస్ నాయకులు



**చురకలు విలేఖరి వెల్గటూర్ అక్టోబర్ 03 :** విజయదశమి శుభాకాంక్షలు తెలుపడంతోపాటు రాబోయే స్థానిక ఎన్నికల నేపత్యంలో వెల్గటూర్ మండల బిఆర్ఎస్ అధ్యక్షులు రాంచందర్ గౌడ్ ఆధ్వర్యంలోముఖ్య నాయకులు మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ను శుక్రవారం కరీంనగర్ లోని ఆయన ఇంటివద్ద మర్యాద పూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. అననంతరం రాబోయే ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ ఎన్నికల గురించి చర్చించినట్లు తెలిపారు.పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కలిసికట్టుగా పనిచేయాలని, పార్టీని నమ్ముకొని ప్రజలతో మమేకమై ఉన్న అభ్యర్ధులకే ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించను న్నట్లు కొప్పుల ఈశ్వర్ నాయకు లకు సూచించినట్లు తెలిసింది. ఈ కార్యక్రమంలోమాజీ ఏఎంసి చైర్మన్ పత్తిపాక వెంకటేష్, పార్టీ మండల ప్రధానకార్యదర్శిజూపా కకుమార్,మాజీప్రజాప్రతినిధులుసత్యం, భరత్,తిరుపతి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# దుర్గామాత దీవెనలు అందరిపై ఉండాలి

**-ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కన్ సింగ్**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 3 :** విజయదశమి అందరికీ విజయం జరగాలని ఆ దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలని వై కే ఫౌండేషన్ వారు నిర్వహిస్తున్న ఉత్స వాలు ఆదర్శనీయమని రామగుండం శాసనసభ్యుడు రాజ్ ఠాకూర్ మక్కా న్సింగ్ పేర్కొన్నారు విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకొని వై కే ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు అధ్యక్షుడు కండం సురేష్ ఆధ్వర్యంలో కాలనీలోని షాపింగ్ కాంప్లెక్స్ లో ఏర్పాటుచేసిన రావణాసురి వధ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగావిచ్చేసిన ఎమ్మెల్యే మక్కన్ సింగ్ మాట్లాడుతూ విజయదశమి శిష్యులతో ఈ సంవత్సరం కాలనీ ప్రజలందరికీ విజయం చేకూరాలని ఆ దుర్గామాతను మనసారా వేడుకుంటున్నానని అన్నారు వైకే ఫౌండేషన్ అధ్యక్షుడు సురేష్ ఒక ఫౌండేషన్ను ఏర్పాటుచేసి వేలాదిమందికి రక్తదానం చేశారు అలాగే కాలనీ ప్రజలందరూ విజయదశమి ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని సంకల్పంతో దసరా రోజున ఫౌండేషన్ డబ్బుల ద్వారా రావణాసుర వద కార్యక్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషదాయకమని అన్నారు ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించే ఫౌండేషన్ వారికి అన్ని విధాల సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటారని అన్నారు మా ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని వారికి సేవ చేసేందుకు నిరంతరం కృషి చేస్తూనే ఉంటామని అన్నారు నేను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కాలనీలో అనేక సమస్యలు పరిష్కరించాలని మునుముందు ఇంకా అనేక సమస్యలన్నీ పరిష్కరించేందుకు కృషి చేస్తానని అన్నారు అనంతరం రావణాసురునికి నిప్పంటించి వద నిర్వహించారు సాంస్కృతిక కార్యక్రమాలతో కాలనీ చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు క 0డం సురేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో గౌరవాధ్యక్షుడు బెల్లంకొండ విజేందర్రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు అరిగెల వెంకటేష్, కే చంద్రశేఖర్ రెడ్డి, బత్తిని శ్రీనివాస్, మహంకాళి స్వామి, గుండేటి రాజేష్, మారెల్లి రాజిరెడ్డి, శంకర్ నాయక్, చాట్ల సదానందం, దేవనపల్లి చక్రపాణి, కేశవులు, బండ అరవింద్, కార్తీక్, కుమార్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పర్యటన

**-వర్షం నీళ్లతో ముంచెత్తిన కాలనీల్లో వివరాల సేకరణ**

**-ప్రభుత్వం తరపున బాధితులను ఆదుకోవాలని డిమాండ్**



**చురకలు ప్రతినిధి, హుజురాబాద్, అక్టోబర్ 3 :** హుజురాబాద్ పట్టణం లో గురువారం రాత్రి కురిసిన వర్షాల పై హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పలు ప్రాంతాలను సందర్శించారు. పట్టణంలోని రెడ్డి కాలనీ,గుడిగ జంగాల కాలనీ, మామిండ్లవాడ, గాంధీ నగర్ లలోని లోతట్టు ప్రాంతాలలో పర్యటించి ప్రజలతో మాట్లాడి పరిస్థితి తెలుసు కున్నారు. అలాగే గుల్ల చెరువు వద్దకు వెళ్లి నీటి మట్టాన్ని పరిశీలించారు. అనంతమైన మాట్లాడుతూ రాత్రి కురిసిన వర్షాలకు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కోకూడదని ముందస్తుగానే మున్సిపల్ అధికారులను ఆ ప్రభుత్వం చేశామని, భారీగా ఆస్తి నష్టం జరగకుండా ఉండేందుకు సహాయక చర్యలు చేపట్టాల చర్యలు తీసుకున్నమని అన్నారు. ప్రజలు ఎవరు అధైర్య పడవద్దని, తాను అందుబాటులోనే ఉంటానని అన్నారు. తిరిగి వర్షం పడితే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు అధికారులను సహాయక చర్యల కోసం సిద్ధంగా ఉండాలని సూచించారు. వర్షంతో నిత్యవసర వస్తువులు తడిసిన కుటుంబాలకు నిత్యవసర వస్తువులు పంపిణీ చేశారు. వర్షంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు ప్రభుత్వం నుంచి ఆదుకో వాలని ఆయన డిమాండ్ చేశారు. ఇక్కడి పరిస్థితిపై జిల్లా కలెక్టర్ పమేల సత్పతికి సమాచారం అందించామని అన్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ గందే శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు తిరుమల్ రెడ్డి, తాళ్లపల్లి శ్రీనివాస్, కిషన్, కోంద్ర నరేష్, ఇమ్రాన్, మేనేజర్ భూపాల్ రెడ్డి, ఏఈ సుధాకర్ రెడ్డి, టి ఓ నరేష్, టి పి ఓ అశ్విని,సానిటరీ ఇన్స్పెక్టర్ కిరణ్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ వినయ్, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# వైభవంగా దుర్గామాత శోభాయాత్ర

**-దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న దుర్గాదేవిని భక్తులు**

**-శుక్రవారం సంప్రదాయంగా నిమజ్జనం చేశారు**




**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట అక్టోబర్ 03 :** ఎల్లారెడ్డిపేట మండలం లో వైభవంగా దుర్గామాత శోభాయాత్ర భక్తిశ్రద్దలతో కన్నుల పండుగగా శుక్ర వారం జరిగింది.ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని సద్ది మద్దుల సంఘం లో మంటపాన్ని ఏర్పాటుచేసి శ్రీ దుర్గా మాత యూత్ అసోసియేషన్ వార్ 23వ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ దుర్గామాతను ప్రతిష్టించగా, శ్రీ దుర్గా మాతా ఉత్సాహ కమిటీ వారు ఏడో వార్షికోత్సవం సందర్భంగా పశువుల సంతాలోని రచ్చబండ వద్ద మంటపం ఏర్పాటు చేసి శ్రీ దుర్గామాతను ప్రతిష్టించారు.అదేవిధంగా దుర్గ భవాని సేవాసమితి ఐదవ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి ఆలయం ఎదుట మండపంలో శ్రీ దుర్గామాతను ప్రతిష్టించారు.శ్రీ దుర్గా మాత మంట పాల వద్ద భక్తులకు అన్నదాన కార్యక్ర మాలు దీపారాధన కార్యక్రమాలు వాహా నాల పూజ జమ్మి పూజ కార్యక్రమాలను గ్రామ పురోహితులు రా హనుమాన్ల శర్మ శ్రవణ్ కుమార్ శర్మ,శ్రీ వేణు గోపాల చార్యులునవీన్‌చార్యుల ఆధ్వర్యంలో నిత్యం ఉదయం సాయం కాలం రెండు పూటలా ప్రత్యేక పూజా కార్యక్రమాలను వారు నిర్వహించారు నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా తొమ్మిది రోజుల పాటు పూజలందుకున్న శ్రీ దుర్గాదేవిని భక్తులు శుక్రవారం సంప్రదాయ బద్ధంగా నిమజ్జనం చేశారు.ఎల్లారెడ్డి పేట మండల వ్యాప్తంగా నిర్వహించిన శోభయాత్రలో ప్రత్యేకంగా డీజే పాటలు,యువతీ యువకులు ఆటపాటలు,కోలాటాలు, పలువురిని ఆకట్టుకున్నాయి.శ్రీ దుర్గా మాత మంటపాల వద్ద అమ్మవారి చీరెలు, లడ్డు, కళశం ఇతర సామగ్రిని వేలం వేయగా భక్తులు పోటీ పడి వేలంపాటలను దక్కించుకున్నారు,

# కానరాని గాంధీ జయంతి వేడుకలు

**-మహాత్మా గాంధీ విగ్రహాలను పట్టించుకోని అధికారులు,నాయకులు**

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అక్టోబర్ (03) :** ప్రతి సంవత్సరం అక్టోబర్ 2న జాతిపిత మహాత్మాగాంధీ జయంతి ని జాతీయ పండుగగా దేశవ్యాప్తంగా అత్యంత వైభవంగా జరుపుకుంటాం. దేశంతో పాటు, భారతీయులు ఎక్కడ నివసించినా, గాంధీజీని స్మరించుకుని పలు కార్యక్రమాలు మొదలైనవి నిర్వహిస్తారు. బ్రిటిష్ వారి నుండి స్వాతంత్ర్యం సాధించడం లో మహాత్మా గాంధీ యొక్క అపూర్వ మైన సహకారం మరువలేనిది.వారి పోరాటాల వల్లే నేడు మనం స్వేచ్ఛగా ఊపిరి పీల్చుకుంటున్నాం. మహాత్మా గాంధీ జయంతి ఉత్సవాలకు జాతిపిత దూరమయ్యాడని చెప్పక తప్పదు. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం



మండలంలోని గోదుర్,తిమ్మపూర్, తిమ్మపూర్ తండ,యామపుర్, ఫకీర్ కోండాపూర్, వేములకుర్తి,బర్దిపుర్, ములరాంపుర్,ఎర్దండి,కోమటి కోండాపుర్,వర్షకోండ,డబ్బ, ఎర్రాపుర్, ఇబ్రహింపట్నం, అమ్మకపెట్, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలో మహత్ముని విగ్రహలు కుడలలో ఎర్పాటు చేశారు.



మహత్ముని జయంతి వర్ధంతి వేడుకలు ప్రతి సంవత్సరం నిర్వహించిన ఈ ఏడు 156 వ జయంతి గురువారం రావటం తో గ్రామలలో జయంతి వేడుకలను నిర్వహించడం మరిచారు.

**మహాత్మా గాంధీ 156వ జయంతి...**

మహాత్మా గాంధీ గుజరాత్‌లోని పోర్‌బందర్‌లో 1869 అక్టోబర్ 2న జన్మించారు. ఈ సంవత్సరం అంటే 2025లో మహాత్మాగాంధీ 156వ జయంతి వేడుకలు నిర్వహిస్తారు. ఆయన జయంతి సందర్భంగా పాఠశాలలతో పాటు దేశవ్యాప్తంగా పల్లెలు,పట్టణలలో ప్రతి చిన్న, పెద్ద ప్రదేశంలో ప్రార్థనా సమావేశాలు, కార్యక్రమాలు మొదలైనవి నిర్వహిస్తారు.

**మహాత్ముని విగ్రహాలను పట్టించుకోని అధికారులు ,నాయకులు...**

మహాత్మా గాంధీ జయంతి రోజు గ్రామాలలో జాతిపిత మహాత్ముని విగ్రహాలు పగుళ్లు తెలి, కళ్ళకు అద్దాలు లేకుండా,కలర్లు వెలిసిపోయి దర్శనమిచ్చాయి.పలుచోట్ల ఎలాంటి శుభ్రత లేకుండా విగ్రహాలు చెత్తాచెదరం తో నిండి పట్టించుకునే అధికారులు నాయకులు కరువయ్యారు అనడానికి మహత్ముని విగ్రహలు నిదర్శనం నిలిచాయి.

# ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**చురకలు విలేకరి, ధర్మపురి, అక్టోబర్ 3 :** ధర్మపురి పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ధర్మపురి పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద పట్టణ ఆర్యవైశ్య సంఘం మరియు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఎస్సి,ఎస్టి,మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు



లర్పించారు.ఈ సందర్భంగా ఆయన గాంధీజీ చెప్పిన మార్గాన్ని ప్రతి ఒక్కరు మాట్లాడుతూ గాంధీ జి చూపిన మార్గంలో నడవాలని అన్నారు.స్వాతంత్ర పోరాటంలో గాంధీజీ ఎనలేని పోరాటం చేశారని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జక్కు రవీందర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంఘనబట్ల దినేష్ ఉపాధ్యక్షుడు వేముల రాజేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చిపిరిశెట్టి రాజేశ్, మాజీ మున్సిపల్ చైర్మన్ సంఘము మాజీ జెడ్పిటిసి బత్తిని అరుణ, సౌల్ల భీమయ్య ఆర్యవైశ్య నాయకులు మురికి శ్రీనివాస్, కూరగాయల సంతోష్ కాంగ్రెస్ నాయకులు సింహరాజు ప్రసాద్ ఓజ్జల లక్ష్మణ్, గుడ్ల రవి, రాపర్తి సాయి, స్తంభం కాడి గణేష్ సుముక్, ఆసిఫ్ బిజెపి నాయకులు పిల్లి శ్రీనివాస్ వినోద్ రావు, రంగు శంకరయ్య రంగ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ సిటీజేన్స్ దసరా సమ్మేళనం

**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 3 :** తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో దసరా సమ్మేళనం, అలయ్ బలయ్ కార్యక్రమాలు నిర్వహించారు.శుక్రవారం అసోసియేషన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బతుకమ్మ, దసరా క్రీడల్లో విజేతలకు హరి ఆశోక్ కుమార్ బహుమతులు అందజేశారు.జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్ 70 వ జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం జమ్మి ఆకులు పంచు కొంటూ హిందూ,ముస్లిం, క్రిస్టియన్ భాయ్,భాయ్ అంటూ ఆలయి బలయ్ తో దసరా శుభాకాంక్షలు తెలుపు కున్నారు.ఈ సందర్భంగా సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతిలో సర్వమత సోదర,సోదరీ భావం తో





అందరం ఒక్కటే అనే సందేశం సీనియర్ సిటీజేన్స్ తరపున తెలుపడానికి రాష్ట్ర అధ్యక్షుడు పి.నర్సింహా రావు సూచనలతో దసరా పండుగ సందర్భంగా అలయి బలయ్ కార్యక్రమం ప్రతి ఏటా నిర్వహిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,కోశాధికారి వెల్మల ప్రకాష్ రావు,ఉపాధ్యక్షులు బొల్లం విజయ్, పి.హన్మంత్ రెడ్డి,ఎం.డి.యాకూబ్, ఆర్గనైజింగ్ కార్యదర్శులు పూసాల ఆశోక్ రావ్,కే.సత్యనారాయణ,ఎలమిల్ల సత్తయ్య,ఎం.డి.ఇక్బాల్,సయ్యద్ యూసుఫ్,జాఫర్,వజీర్,,మానాల కిషన్,దేవేందర్ రావు,నారాయణ,సంజీవ రావు,కరుణ,జలజ,జిల్లా,డివిజన్,మండలాల సీనియర్ సిటీజేన్స్ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఊరూరా విజయదశమి ఉత్సవాలు

**-స్వగ్రామంలో జరిగిన వేడుకల్లో పాల్గొన్న ఖమ్మం జిల్లా కలెక్టర్**



**చురకలు విలేకరి,మల్లాపూర్,అక్టోబర్ 3 :** మల్లాపూర్ మండలంతో పాటు ఊరూరా విజయదశమి ఉత్సవాలు గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి వారి స్వగృహమైన మండలంలోని చిట్టాపూర్ గ్రామంలో కుటుంబ సమేతంగా దసరా వేడుకల్లో భాగంగా దుర్గామాత శోభాయాత్రలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేకపూజలు నిర్వహించారు. కాగా పండగ పూట ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా మల్లాపూర్ ఎస్సై కె.రాజు ఆద్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రిటైడ్ ఎడిఈ దురిశెట్టి మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న ఎస్సై ఉమాసాగర్



**చురకలు విలేకరి, వెల్గటూర్,అక్టోబర్ 3 :** రోడ్డు ప్రమాదానికి గురైన ఓ వ్యక్తిని కాపాడేందుకు పోలీస్ వాహనంలో తీసుకెళ్లి ప్రాణాపాయ స్థితిలో వైద్యం అందేలా చేసి మానవత్వం చాటుకున్నారు స్థానిక ఎస్సై ఉమా సాగర్. వివరాల్లోకి వెళ్తే జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రంలో రాయపట్నం కరీంనగర్ రాష్ట్ర రహదారి పోలీస్ స్టేషన్ సమీపంలో రాత్రి ఓ బైక్ పై వెళ్తున్న వ్యక్తి అతివేగంగా వచ్చి రోడ్డు దాటుతున్న మండల కేంద్రానికి చెందిన మల్లేష్ అనే వ్యక్తిని ఢీకొట్టింది.దీంతో తీవ్ర గాయాలైన మల్లేష్ ప్రాణాపాయ స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడు.స్థానికులు వెంటనే అంబులెన్స్ కు ఫోన్ చేశారు.విషయం తెలుసుకున్న పోలీసులు వెంటనే ప్రమాద స్థలికి చేరుకున్నారు.అప్పటికే అరగంట సమయం అవుతున్నా కూడా అంబులెన్స్ రాకపోవడంతో వెల్గటూర్ ఎస్సై ఉమాసాగర్ పోలీస్ వాహనంలో ఆసుపత్రికి పంపించి తన ఉదారదా చాటుకున్నారు.తీవ్ర గాయాలైన మల్లేష్ ను ప్రాణాపాయం లో స్థితిలో ఉన్న వ్యక్తి పట్ల చూపిన మానవత్వాన్ని పలువురు అభినందించారు.

## చెరువులో పడి వ్యక్తి మృతి



**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 3 :** ఇబ్రహీంపట్నం మండలంలోని ఎర్దండి గ్రామానికి చెందిన నాకమల్ల వెంకటేష్ అనే వ్యక్తి ఎర్దండి గ్రామ శివారులోని చెరువులో పడి మృతి చెందినట్లు ఇబ్రహీపట్నం ఎస్ఐ అనిల్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మృతుడు వెంకటేష్ బషీరాబాద్లో పని చేస్తున్నాడని, సెప్టెంబర్ 30న తన భార్యను మద్యం తాగడానికి డబ్బులు అడుగగా, ఆమె ఇవ్వకపోవడంతో వెంకటేష్ అక్కడి నుండి కోసంతో వెళ్లిపోయాడని,వెంకటేష్ పన్ని చేసే బషీరాబాద్కు వెళ్లినట్లు అనుకున్న భార్య, అతని ఫోన్ స్విచాఫ్ వచ్చిందని, శుక్రవారం గ్రామ శివారులోని చెరువు వద్ద ఓ మృతదేహం తెలియడుతూ కన్పిస్తుందని గ్రామానికి చెందిన బట్టు రాములు అనే వ్యక్తి పోలీసులకు సమాచారం అందించినట్లు తెలిపారు. చెరువులో లభ్యమైన మృతదేహం వెంకటేష్ దేనని గుర్తించి, మద్యం తాగిన మైకంలో వెంకటేష్ చెరువులో పడినట్లు, ఈట్ రాకపోవడంతో మృతి చెంది ఉంటాడని తెలిపారు. మృతుని భార్య వారవల్ల రాజమణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అనిల్ తెలిపారు.

# ఘనంగా విజయదశమి వేడుకలు











**-శాంతియుత వాతావరణం లో జరిగిన వేడుకలు**

**-అలాయ్ బలాయి చేసుకొని పండగ శుభాకాంక్షలు తెలుపుకున్న ప్రజలు**

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అక్టోబర్ (03) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామాపుర్, ఫకిర్ కోండాపుర్,వేములకుర్తి,బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి,కోమటి కోండాపుర్,వర్షకోండ,డబ్బ, అమ్మకపెట్, ఇబ్రహింపట్నం, ఎర్రపుర్,కేశాపుర్,కోజన్ కోత్తుర్ గ్రామలలో గురువారం విజయదశమి వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయం గ్రామస్తులు ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, మైసమ్మ పూజ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. సాయత్రం అభివృద్ధి కమిటీ, గ్రామ అలయకమిటిల అధ్వర్యంలో మైసమ్మ పుజలు,జమ్మి వృక్షలకు పుజలు జరిగాయి.శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి పల్లకి గ్రామలలో ప్రదాన విదులలో ఉరేగించారు.మహిళలు మంగళహారతులు ఇచ్చి పూజలు నిర్వహించారు.జంబి అకు బాగంగా అందరు పంచుకోని అలాయి బలాయి తిసుకోని దసరా శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల అభివృద్ధి కమిటీ, దేవలయాలకమిటీల సభ్యులు, యువకులు గ్రామల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# వెల్గటూర్ మండలంలో ఘనంగా విజయదశమి వేడుకలు

**చురకలు విలేఖరి , వెల్గటూర్, అక్టోబర్ 03 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలో గురువారం విజయదశమి వేడుకలు ప్రశాంతంగా ఘనంగా జరిగాయి.అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజే దసరా పండుగ రావడంతో మద్యం, మాంసం షాపులు మూసివేసే పరిస్థితిలో చుక్క,ముక్కకు ఇబ్బందికలుగు తుందని బావించి నప్పటికి, ఒక రోజు ముందుగానే మద్యంకొను గోలు చేసి,తెల్లవారక ముందే మేకలు, కోళ్లు కోసుకొని ప్రజలు దసరావేడుకలుఘనంగాజరుపు కున్నారు.ఉదయం చుక్కముక్క తో ఎంజాయ్ చేసిన ప్రజలు సాయంత్రం శమీ చెట్టువద్దకు వెళ్లి పూజలు చేసి శమీ ఆకులు పంచుకుంటూ, గ్రామ పొలిమేరల కు వెళ్లి ఆనవాయితీ ప్రకారం పాలపిట్టను దర్శించి దసరా పండుగ శు భకాంక్షలు తెలుపు కొని ఆనందోత్సవాల్లో మునిగి తేలారు. వెల్గటూర్ మండల కేంద్రం తో పాటు పలుగ్రామాల్లో



విజయానికి ప్రతీకగా రావణ దహన కార్యక్రమాన్ని పెద్దఎత్తు న బాణాసంచా పేల్చి వేడుకలు జరుపుకున్నారు.పోలీస్ స్టేషన్ లో ఆయుధ,పలువురు యంత్ర, వాహనాలపూజలునిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల ప్రముఖులు,మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు,అన్నివర్గాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## నవ వధువు ఆత్మహత్య



**చురకలు విలేకరి, ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 3 :** ప్రేమించి పెళ్లి చేసుకున్న ఓ నవ వధువు అత్తారింటా ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామంలో విషాదాన్ని నింపింది. జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలం ఎర్దండి గ్రామానికి చెందిన బోదాసు గంగోత్రి (22) అదే గ్రామానికి చెందిన అల్లేపు సంతోష్‌లు పరస్పరం ప్రేమించుకున్నారు. ఇరువురి సామాజిక వర్గాలు ఒకటే కావడంతో గత నెల సెప్టెంబర్ 26 న వివాహం చేసుకున్నారు. వివాహం అనంతరం అక్టోబర్ 2న దసరా పండుగ రోజు ఆమె భర్తతో కలిసి తన పుట్టింటికి వచ్చిన గంగోత్రి, కుటుంబ సభ్యులతో కలిసి భోజనం చేస్తుండగా, చిన్న గొడవ జరిగిందని తెలుస్తోంది. ఆదే రోజు భర్తతో కలిసి తన అత్తారింటికి వెళ్లింది. ఈ క్రమంలోనే అక్టోబర్ 3 న గంగోత్రి ఉరి వేసుకొని మృతి చెందినట్లు గంగోత్రి భర్త సంతోష్ వారి కుటుంబ సభ్యులకు సమాచారం అందించాడు. దసరా నాడు తన పుట్టింటిలో జరిగిన గొడవ విషయమై మనస్తాపం చెంది సూసైడ్ చేసుకుందా.. లేదా మరి ఏమైనా కారణాలు ఉన్నాయా అనే విషయంపై మృతురాలి తల్లి బోదాసు శారద ఇబ్రహీంపట్నం పిఎస్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సమాజాభివృద్ధిలో పాత్రికేయుల పాత్ర కీలకం

**-కోరుట్ల నియోజకవర్గ నాయకుడు నిశాంత్ కార్తికేయ**



**చురకలు విలేకరి, మల్లాపూర్, అక్టోబర్ 3 :** నేటి సమాజంలో మీడియా అత్యుత్తమ పాత్ర పోషించాలని కోరుట్ల నియోజకవర్గ నాయకుడు నిశాంత్ కార్తికేయ అన్నారు. ఇటీవల మల్లాపూర్ మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ కార్యాలయం ప్రారంభించగా ఆయన మర్యాద పూర్వకంగా శుక్రవారం పాత్రికేయలను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పనిచేస్తున్న జర్నిలిస్టులకు నేడు సమస్యలతో సావాసం చేస్తున్నారన్నారు. పాత్రికేయుల సమస్యలు పరిష్కారం కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రాజశేఖర్, జిల్లా ఈసి మెంబర్ రాజేష్, ఉప అధ్యక్షుడు మల్లేష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సభ్యులు సింగిరెడ్డి అశోక్ రెడ్డి, బద్దం రాంచందర్, వాసం మధుకర్ పాల్గొన్నారు.

## అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు విడుదల చేయాలి

**-టిజిపిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు దార మధు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 3 :** తెలంగాణ రాష్ట్రం లోని ఎస్సీ గురు కులాల పాఠశాల/కళాశాలలో పార్ట్ టైం, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల బోధన, బోధనే తరులకు గత మూడు నెలలుగా ప్రభుత్వం నుండి జీతాలు రాకుండా వారు అనేక ఇబ్బందులు పడుతున్నారని వారికి వెంటనే జీతాలు విడుదల చేయాలని తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజనిర్ధారణ కమిటి కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జీ దార మధు.. శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వికలాంగుల, మైనార్టీ వృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ దృష్టికి చరవాణి ద్వారా తీసుకువెళ్లారు. అనంతరం మంత్రి స్పందిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ గురుకులాలలో పనిచేస్తున్న పార్ట్ టైం, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల బోధన, బోధనేతరుల వివరాలు తమకు పంపమని వారికి వీలైనంత త్వరగా జీతాలు వచ్చేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రికి దార మధు కృతజ్ఞతలు తెలిపారు.

# కరీంనగర్ జిల్లా జాగృతి నూతన అధ్యక్షుడిగా హరిప్రసాద్



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 3 :** కరీంనగర్ జిల్లాలో జాగృతి బలోపేతంలో భాగంగా కరీంనగర్ జిల్లా జాగృతి అధ్యక్షుడిగా కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన గుంజపడుగు హరిప్రసాద్ ను జిల్లా నూతన అధ్యక్షుడిగా నియామక ఉత్తర్వులను జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత విడుదల చేయడం జరిగింది. ఈ నియామకం వెంటనే అమల్లోకి వస్తుందని నియామక ఉత్తర్వులలో వారు పేర్కొనడం జరిగింది. కరీంనగర్ జిల్లాలో జాగృతి బలోపేతం చేయాలని అలాగే బిసి ఉద్యమాన్ని సైతం ముందుకు తీసుకెళ్లాలని జాగృతి చేపట్టే సాంస్కృతిక సాంప్రదాయాల పరిరక్షణ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తూ కరీంనగర్ జిల్లాలో జాగృతిని బలోపేతం చేయాలని వారు సూచించడం జరిగింది. ఈ సందర్భంగా నూతనంగా జిల్లా అధ్యక్షుడిగా నియమితులైన గుంజపడుగు హరిప్రసాద్ మాట్లాడుతూ జాగృతి అధ్యక్షురాలు కవితక్క నామీద ఎంతో నమ్మకంతో జిల్లా జాగృతి అధ్యక్షుడిగా నియమించారు వారి నమ్మకానికి అనుగుణంగా కరీంనగర్ జిల్లాలో జాగృతి బలోపేతం కోసం మరియు జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించేటువంటి బిసి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లడంతో పాటు కవితక్క నాయకత్వంలో వారు ఇచ్చే ప్రతి సూచనలను సలహాలను పాటిస్తూ కరీంనగర్ జిల్లాలో నాయకులందరినీ కలుపుకొని జాగృతి బలోపేతానికి కృషి చేస్తానని నన్ను జిల్లా అధ్యక్షుడిగా నియమించిన కవితక్క గారికి మరియు నా నియమకానికి సహకరించిన ప్రతి ఒక్కరికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని హరిప్రసాద్ అన్నారు.

# మెగా లక్కీడ్రా విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 3 :** దసరా పర్వదినం సందర్భంగా కల్వచర్ల గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో, శ్రీ సాయి జ్యువెలర్స్ గోదావరిఖని వారి సహకారంతో బతుకమ్మ మెగా లక్కీ డ్రా ఘనంగా నిర్వహించారు. శ్రీ వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించిన ఈ లక్కీ డ్రాలో 1000 మంది మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. లక్కీ డ్రా లో బూరుగు సుమలత, చెలువూరి సరోజన, గుండా లవణ్య, రాపెల్లి రాధ, కేశెట్టి ఇందిరా, వుయ్యాల కనకమ్మ లు విజేతలుగా నిలిచారు. అనంతరం క్లబ్ ప్రెసిడెంట్ మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ బతుకమ్మ ఆడపడుచుల ఆత్మగౌరవానికి ప్రతీక. గ్రామ మహిళలందరిని ఒకచోట చేర్చి ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం క్లబ్ గర్వకారణం. సమాజంలో మహిళలకు ఉత్సాహం కలిగించే కార్యక్రమాలను లయన్స్ క్లబ్ తరచుగా కొనసాగిస్తూనే ఉంటుందని అన్నారు. మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణ రెడ్డి మాట్లాడుతూ బతుకమ్మ పండుగ గ్రామీణ సాంస్కృతిక వైభవానికి నిలువెత్తు నిదర్శనం. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ఆడపడుచులకు గౌరవం, ఆనందం కలిగించడం ప్రశంసనీయమని అన్నారు. క్లబ్ అడ్మినిస్ట్రేటర్ డాక్టర్ శరణ్య యాదవ్ మాట్లాడుతూ లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలతో ముందుంటుంది. మహిళల ఐక్యత, ఆత్మవిశ్వాసం పెంచే విధంగా ఈ బతుకమ్మ ఉత్సవం నిలిచిపోతుందని తెలిపారు. ఈ సందర్భంగా శ్రీ సాయి జ్యువెలర్స్ సహకారం పట్ల ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. చివరగా గ్రామ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు. గ్రామ పెద్దలు, లయన్స్ సభ్యులు, మహిళలు భారీగా పాల్గొని బహుమతి ప్రధానోత్సవం చేసిన తర్వాత అందరు కలిసి జమ్మి వద్దకు బయలుదేరి ఈ వేడుకను విజయవంతం చేశారు.

# అంగరంగ వైభవంగా పురవీధుల గుండా దుర్గామాత ఊరేగింపు

**-భరతనాట్యం చేసిన కళాకారులనుశాలువాతో సత్కరించారు**

**చురకలు విలేఖరి వీణవంక అక్టోబర్ 03 :** వీణవంక మండలం ఘన్ముక్ల గ్రామంలో ఏర్పాటుచేసిన దుర్గామాత సన్నిధిలో చిన్నారులు చేసిన భరతనాట్యం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. అమ్మవారి మండపంలో భరతనాట్యం చేసిన యువతులకు దుర్గామాత ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉంటాయని అన్నారు. ఆలయ కమిటీ సభ్యులు నాట్య కళాకారులు నదికొండ అధిత రెడ్డి, కొమ్మిడి శాన్విక రెడ్డిలను శాలువాతో సత్కరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో చీరలను, కలశం వేలంపాట నిర్వహించారు. గ్రామస్తులు భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. దుర్గామాతను నవరాత్రి ఉత్సవాల భాగంగా చివరి రోజునా పురవీధుల గుండా ఊరేగింపుగా వెళ్లి నిమజ్జనం



కార్యక్రమం చేశారు. దాతలు గుడిపాటి రాంరెడ్డి ,వీరారెడ్డి, ముక్క శివకుమార్, పలువురు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళతో సహా కూతురు అదృశ్యం కేసు

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట అక్టోబర్ 03 :** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన మహిళ తన కూతురుతో తల్లిదండ్రులకు చెప్పాకుండా పోయిందని ఆమె తండ్రి రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ఐ రాహుల్ రెడ్డి శుక్రవారం కేసు నమోదు చేశారు. 2020లో తన కూతురు సుమలత(23) ను కథలాపూర్



మండలం చింతకుంటకు చెందిన ఆలకుంట లక్ష్మణ్ కు ఇచ్చి వివాహం జరిపించారు. ఫిర్యాదుదారుడి భార్య లక్ష్మి ఈ నెల 27న కూతురు వద్దకు వెళ్లి స్వగ్రామం అయినటువంటి గొల్ల పెల్లికి తీసుకొచ్చింది. మరుసటి రోజు అనగా 28 వారికి నాడు ఉదయం 6 గంటలకు తన కూతురు సుమలత, మనమరాలు నిషితను తీసుకొని చెప్పబడకుండా వెళ్ళిపోయిందని బంధువుల ఇండ్లల్లో చుట్టుపక్కల వారి ఇళ్ళలో వెతకగా ఆమె ఆచూకీ లభించకపోవడంతో ఫిర్యాదు దారు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు.

# ఉద్యమంలో ఉండి సాధించేది ఏమీ లేదు

**-ఏసీబీ గజ్జి కృష్ణ**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (కాల్వ శ్రీరాంపూర్) అక్టోబర్ 3 :** మావోయిస్టులు ఉద్యమంలో ఉండి సాధించేది ఏమీ లేదని జనజీవన స్రవంతిలో కలిసి పోవాలని ఏసిపి గజ్జి కృష్ణ కంకణాల రాజిరెడ్డికి సూచించారు. గురువారం మావోయిస్టు నేత కంకణాల రాజిరెడ్డి గ్రామమైన కిష్టంపేటలో రాజిరెడ్డి తల్లి వీరమ్మ ను కలిసి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు ఈ సందర్భంగా ఏసీబీ గజ్జి కృష్ణ మాట్లాడుతూ ఉన్న ఊరును కన్నతల్లి తండ్రులను విడిచి అడవిలో ఉండి సాధించేదేమీ లేదన్నారు రాజిరెడ్డి లొంగిపోయి వృద్ధాప్యంలో ఉన్న తల్లి వీరమ్మ యోగక్షేమాల చూడాలన్నారు లొంగిపోతే ప్రభుత్వం నుండి వచ్చే రివార్డుతోపాటు ఉపాధి కల్పిస్తామన్నారు అనంతరం వీరమ్మకు దసరా పండుగ సందర్భంగా బట్టలు పండ్లు బియ్యం అందించారు. ఆయన వెంట సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి ఎస్సై వెంకటేష్ ఉన్నారు.

# గౌడ సంఘ అభివృద్ధికి 50 వేల సాయం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట అక్టోబర్ 03 :** ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేట గ్రామ గౌడసంఘ అభివృద్ధికి తక్షణ సహాయం కింద చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం 50 వేల సహాయాన్ని నగదు గౌడ సంఘం ప్రతినిధులకు శుక్రవారం అందజేశారు. 10లక్షల ప్రభుత్వ నిధులు ఎస్‌డిఎఫ్ ఫండ్ కిందా మంజూరు చెపిస్తానని హామీ ఇచ్చారు, కోరుట్లపేట ముద్దు బిడ్డ చొప్పదండి ఎమ్మెల్యే సత్యమన్నకు గౌడ సంగం ప్రతినిధులు ధన్యవాదాలు తెలపారు. ఈ కార్యక్రమంలో రేవంత్ మిత్ర మండలి అధ్యక్షులు గూడ విజయ్ రెడ్డి గౌడ్ సంఘం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 6న అన్ని వ్యాధులకు ఉచిత ఆపరేషన్‌లు



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 3 :** లయన్స్ క్లబ్ విజన్ కేర్ వ్యవస్థాపక అధ్యక్షులు, లయన్స్ ఐ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శాశ్వత సభ్యులు లయన్ పూదరి దత్తాగౌడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని ప్రముఖ కార్పోరేట్ ఆసుపత్రిలో అన్ని రకాల ఆపరేషన్లు ఉచితంగా అక్టోబర్ 6వ తేది సోమవారం రోజున చేపించడం జరుగుతుంది. క్యాన్సర్, థైరాయిడ్, గుండె, మెదడు, లివర్, కిడ్నీ, కళ్ళు, ముక్కు, చెవి, నరాలకు సంబంధించినవి, రొమ్ము గడ్డలు, చీము గడ్డలు, హెర్నియా, సెల్యులైటిస్, హైడ్రోసీల్, పిత్తాశయం, ఫిస్టులా, పైల్స్, ఫిషర్, కొవ్వు గడ్డలు, గర్భ సంచికి సంబంధించిన మొత్తం శరీరంలోని అన్ని అవయవాలకు ఆపరేషన్లు ఉచితంగా నిర్వహించబడును. ఉచిత భోజన వసతులు కల్పిస్తామన్నారు. పైన పేర్కొనబడిన వ్యాధులతో బాధపడేవారు వెంట తీసుకరావాల్సినవి 3 ఆధార్ కార్డ్ కలర్ జిరాక్స్ లు, 3 కలర్ ఫోటోలు, రేషన్ కార్డ్ తీసుకరాగలరు. వ్యాధి తీవ్రతను బట్టి రెండు మూడు రోజులు ఆసుపత్రిలో ఉంచుకోవడం జరుగుతుంది. వివరాలకు 9652664118 లో సంప్రదించగలరు.

# మంత్రి బండి సంజయ్ కుమార్‌ను కలిసిన గౌడ సంఘం ప్రతినిధులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 03 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో స్థానిక గౌడ సంఘం ఆద్వర్యంలో రాజస్థాన్ కి చెందిన నల్లరాతితో చూడ ముచ్చట గా రెండు కోట్ల రూపాయలతో శ్రీ ఎల్లమ్మ గుడి నిర్మాణం చేపట్టారు.నిర్మాణ వ్యాయం పెరగడంతో భారతీయ జనతా పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ చందుపట్ల లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం బండి సంజయ్ కుమార్ ను కరీంనగర్ లోని ఎంపీ కార్యాలయంలో స్థానిక గౌడ సంఘం మండల గౌడ సంఘం ప్రతినిధులు కలిసి శ్రీ ఎల్లమ్మ గుడి శిదిలవ్యవస్థకు చేరడంతో గౌడ సంఘానికి చెందిన 218 మంది సభ్యులు తల 30 వేల రూపాయలు జమ చేసుకొని రాతి తో శ్రీ ఎల్లమ్మ ఆలయాన్ని నిర్మిస్తున్నామని సుమారు రెండు కోట్ల రూపాయలకు నిర్మాణ వ్యయం పెరగడంతో గుడి నిర్మాణం కాంపౌండ్‌గాను 20 లక్షల రూపాయలు ఎంపీ నిధుల నుండి ఇవ్వాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ గారిని కలిసి విజ్ఞప్తి చేశారు వినతి పత్రం అందజేశారు త్వరలోనే నిధులు ఇప్పిస్తానని బండి సంజయ్ కుమార్ మాట ఇచ్చారని గౌడ సంఘం ప్రతినిధులు తెలిపారు.బండి సంజయ్ కుమార్ ను కలిసిన వారిలో భారతీయ జనతా పార్టీ ఎల్లారెడ్డిపేట పట్టణ శాఖ అధ్యక్షులు గంట బాలకృష్ణ గౌడ్ మండల గౌడ సంఘం అధ్యక్షులు గంట కార్తీక్ గౌడ్ ఆలయ నిర్మాణ కమిటీ అధ్యక్షులు పందిర్ల లింగం గౌడ్ గౌడసంఘం ఎల్లారెడ్డిపేట పట్టణ అధ్యక్షులు గంట దేవయ్య గౌడ్, ఉపాధ్యక్షులు చింతకింది బాలకిషన్ గౌడ్ పందిర్ల సత్తయ్య గౌడ్ గంట అంజయ్య గౌడ్ పుల్లయ్య గారి తిరుపతి గౌడ్ చింతకింది దేవయ్య గౌడ్ నాగుల ఎల్లయ్య గౌడ్ తదితరులు కలిశారు మంత్రివర్యులు సానుకూలంగా స్పందించి నిధులు ఇస్తానని మాట ఇచ్చారని వారు సంతోషాన్ని వెలిబుచ్చారు.

# ఎంఐఎం పార్టీలో మొదలైన స్థానిక ఎన్నికల కోలాహలం

**-ఈనెల 6న ఉమ్మడి జిల్లాలో పర్యటించనున్న ఎంఐఎం పార్టీ ఇన్చార్జి యాసర్ అర్ఫాత్**

**-మక్కాకు వెళ్లిన గులాం అహ్మద్ అర్ధాంతరంగా ముగించుకొని ఇండియాకు రాక**




**చురకలు ప్రతినిధి, కరీంనగర్ అక్టోబర్ 3 :** ఎంఐఎం పార్టీలో స్థానిక సంస్థల ఎన్నికల కోలాహలం మొదలైంది. సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఎంఐఎం పార్టీ తొలిసారిగా ఓ అడుగు ముందుకేసింది.ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ వర్గాలను కలుపుకొని స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిలోకి నిలిచేందుకు కసరత్తు ప్రారంభించింది.పట్టణ ప్రాంతాలకు పరిమితమైన ఎంఐఎం పార్టీ ఈసారి పంచాయతీ ఎన్నికల్లో సైతం పోటీ చేసేందుకు అధిష్టానం గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో కరీంనగర్ ఉమ్మడి జిల్లా లోని ఎంఐఎం పార్టీ నాయకులు ఉమ్మడి జిల్లాలోని తమకు అనుకూలం గా ఉన్న పంచాయతీల్లో పోటీ చేసేందుకు స్థానిక నాయకులు నుంచి అభ్యర్థుల వివరాలు సేకరించి నివేదిక లు సిద్ధం చేసుకున్నారు.ఎంఐఎం పార్టీ అధినేత బారిష్టర్ అసదుద్దీన్ ఓవైసీ ఆదేశాల మేరకు ఈనెల 6న సోమ వారం ఉదయం 11గంటలకు కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో ఎంఐఎం పార్టీ ఉమ్మడి జిల్లా ఇన్చార్జ్ యాసర్ ఆర్ఫాత్ పర్యటిస్తున్నారు. మొదటగా కరీంనగర్ చేరుకొని బైపాస్ రోడ్ నుంచి పెద్దపల్లి జిల్లాకు వెళతారు. అక్కడ రామగుండం గోదావరిఖని పెద్దపల్లి సుల్తానాబాద్ నాయకులతో సమావేశం అయ్యాక మధ్యాహ్నం జగిత్యాల జిల్లా కేంద్రానికి చేరుకొని అక్కడ స్థానిక ఎంఐఎం పార్టీ నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికలపై సమావేశం అవుతారు. సాయంత్రం కరీంనగర్ జిల్లా కేంద్రానికి చేరుకొని ఎంఐఎం పార్టీ కార్యాలయం దారు సలాంలో మగ్రిబ్ నమాజ్ అనంతరం కరీంనగర్ మానకొండూర్ హుజురాబాద్ జమ్మికుంట తదితర ప్రాంతాల ఎంఐఎం పార్టీ నాయకులతో స్థానిక సంస్థల ఎన్నికలపై సమావేశం నిర్వహించి,ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపై చర్చిస్తారు.గత నాలుగు రోజుల క్రితం మక్కా యాత్రకు వెళ్లిన ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఉమ్రా యాత్రను అర్ధాంతరంగా ముగించుకొని హుటాహుటిన అధిష్టానం ఆదేశాల మేరకు నేడు ఇండియాకు తిరిగి వస్తున్నారు.ఏదిఏమైనా ఎంఐఎం పార్టీలో స్థానికుల స్థానిక సంస్థల ఎన్నికల సందడి నెలకొంది. ఈ వెనువెంటనే కార్పొరేషన్, మున్సిపల్ ఎన్నికలు సైతం ప్రభుత్వం నిర్వహిస్తే,ఈ స్థానిక సంస్థల ఎన్నికలు తమకు సెమీఫైనల్‌గా భావించి పార్టీని కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో మరింత బలోపేతం చేసేందుకు దోహదపడుతుందని ఎంఐఎం పార్టీ నాయకులు అంచనా వేస్తున్నారు.యాసర్ అర్ఫాత్‌కు ఘనంగా స్వాగతం పలికేందుకు ఎంఐఎం పార్టీ కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ ఆధ్వర్యంలో, ఆపార్టీ ఉమ్మడి జిల్లా నాయకులు సిద్ధమయ్యారు.

### శాసాహబ్ మొహాల్లలో మహ్ఫిల్ హుజూర్ గౌసు సఖ్లయిన్

# ఆధ్యాత్మిక సదస్సు విజయవంతం





**చురకలు ప్రతినిధి, కరీంనగర్ అక్టోబర్ 3 :** గ్యార్వీ షరీఫ్ మాసాన్ని పురస్కరించుకుని సోమవారం రాత్రి నగరంలోని 37వ డివిజన్ పరిధిలో షాసాహాబ్ మొహాల్ల లో నిర్వహించనున్న మహ్ఫిల్ గౌసే పాక్ ఆధ్యాత్మిక సదస్సు (జల్సాను) విజయవంతం అయింది. సయ్యద్ షా హాశీరోద్దీన్ ఖాద్రి ఆధ్వర్యంలో ఈ ఆధ్యాత్మిక సదస్సును గత 11సంవత్సరాలుగా నిర్వాహకులు ఖాద్రి వంశానికి చెందిన సయ్యద్ షా మొహియుద్దీన్ ఖాద్రి కమాల్ భాయి, సయ్యద్ షా హాశిరోద్దీన్ ఖాద్రి లు నిర్వహిస్తున్నారు. ఈసదస్సుకు ముఖ్యఅతిథిగా సయ్యద్ హమ్మాదుల్ హసన్ ఖాద్రి చిస్తీ గద్దీ నషీన్ అజ్మీర్ దర్గాహ్ నుండి హాజరై ప్రసంగించారు. సభాధ్యక్షతగా హజ్రత్ సయ్యద్ షా ఖాజా మోహియుద్దీన్ ఖాద్రి కమాల్ పాషా వ్యవహరించారు. జికర్.. ఫాతెహా ఖానీ ప్రార్థనల అనంతరం గౌసేపాక్ జెండాను ఆవిష్కరించారు. జల్సా అనంతరం లంగరే గౌసేపాక్ పెద్ద ఎత్తున వేలాదిమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సున్నీమర్కజీ మిలాద్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ మొయిజుద్దీన్ ఖాద్రి యూసుఫ్, మౌలానా ఖాజా అలీముద్దీన్ నిజామీ బియబాని, డాక్టర్ సయ్యద్ ఖమరుద్దీన్ ఖాద్రి, సయ్యద్ షా మోహియుద్దీన్ ఖాద్రి, సయ్యద్ తల్లత్ ఖాద్రి, ముఫై సయ్యద్ ఖాజా బాబా ఖాద్రి, సయ్యద్ రహీముద్దీన్ ఖాద్రి, సయ్యద్ బిలాల్ ఖాద్రి, సైఫ్ ఖాద్రి, జామా మస్జిద్ అధ్యక్షుడు సయ్యద్ షా యూసుఫ్ ఉద్దీన్ ఖాద్రి రియజ్, అబ్దుల్ కరీం జాహిద్, ఉమర్ ఖాద్రి, ఖాజా రబీయుద్దీన్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా రామ్‌లీలా మహోత్సవం


**-రాణి రుద్రమదేవి గ్రౌండ్‌లో భక్తుల ఉత్సాహంతో ఆధ్యాత్మిక సందడి**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 3 :** దసరా మహెూత్సవ సందర్భంగా సెంటినరీకాలనీ రాణి రుద్రమదేవి గ్రౌండ్‌లో సింగరేణి కంపెనీ సహకారం మరియు ఐఎన్టియూసి, ఏఐటీయూసీ కార్మిక యూనియన్ల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా రామ్‌లీలా మహెూత్సవం జరిగింది.ఇట్టి కార్యక్రమన్నీ ఐఎన్టియూసి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి, కేంద్ర కార్యదర్శి ఎల్లంకి రామారావు మరియు ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రెటరీ వై.వి. రావు, బ్రాంచ్ ఉపాధ్యక్షులు ఎమ్మార్సిరెడ్డి నేతృత్వంలో వివిధ కమిటీ నాయకులు సహకారంతో విజయవంతంగా నిర్వహించబడింది. ముఖ్య అతిథులుగా ఏరియా జిఎం సుధాకర్ రావు మరియు ఏఎల్పీ జిఎం కొలిపాక నాగేశ్వరరావు హాజరయ్యారు.అనంతరం కార్మిక యూనియన్ ప్రతినిధులు మాట్లాడుతూ సింగరేణి సహకారం, యూనియన్ల భాగస్వామ్యం వలన రామ్‌లీలా ఘనంగా సాగింది. కార్మికులు, కుటుంబాలు అందరూ ఈ ఉత్సవాన్ని ఆనందంగా చూసే అవకాశం పొందారు.భక్తులు అధిక సంఖ్యలో హాజరై, ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు.భక్తుల ఉత్సాహం ఈ సంప్రదాయాన్ని కొనసాగించడానికి స్ఫూర్తిగా ఉందనీ తెలిపారు. ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు, ఐ ఎన్ టి యు సి , ఏఐటీయూసీ వివిధ కమిటీల నాయకులు, కార్యకర్తలు , పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

## ఆత్మహత్య చేసుకోవడం పరిష్కారం కాదు

**-గోదావరిఖని 1 టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి**




**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 3 :** ఆత్మహత్య చేసుకోవడం సరైన పరిష్కారం కాదని గోదావరిఖని వన్ టౌన్ సిఐ ఇంద్రసేనారెడ్డి అన్నారు.ఆత్మహత్య చేసుకోవడానికి వెళ్తున్న వృద్దురాలుకు కౌన్సిలింగ్ చేసి మేమున్నాం అని భరోసా సీఐ ఇంద్రసేనారెడ్డి కల్పించారు.గోదావరిఖని 1 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి విఠల్ నగర్ చెందిన వృద్దురాలు శుక్రవారం తన పిల్లలు పట్టించుకోవడం లేదు అని వాళ్లకు నేను భారంగా ఉండటం ఎందుకు అని మనస్థాపం చెంది గోదావరి నదిలో దూకి చనిపోవాలని నిర్ణహించుకొని ఆటో ఎక్కి డ్రైవర్ కి గోదావరి నది వద్దకు వెళ్ళాలి నేను చనిపోతా అని తెలపగ ఆటో డ్రైవర్ పోలీస్ స్టేషన్ వద్దకు తీసుకురాగా రిసెప్షన్ సిబ్బంది వృద్దురాలు ను ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి కి కల్పించగా సీఐ వృద్ధురాలుకు నీకు మేము ఉన్నాం నీ పిల్లలు పట్టించుకోకపోయినా మాతో ఉంచుకుంటాం, చనిపోవడం సమస్య కాదు అని చెప్పి విఠల్ నగర్ ప్రాంతం లోని ఒక ప్రజా ప్రతినిధి మాట్లాడి వాళ్ళ ఇల్లు, కుటుంబం సభ్యుల వివరాలు తెలుసుకొని ఎస్ఐ అనూష ని, బ్లూ క్లోట్స్ సిబ్బంది నీ పంపించి కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది.

## ఎమ్మెల్యే పరామర్శ



**చురకలు విలేకరి, జగిత్యాల,అక్టోబర్ 3 :** జగిత్యాల పట్టణంలోని విద్యానగర్ కు చెందిన చెన్నమనేని సత్యనారాయణరావు, తిరుమల్రావు తండ్రి కిషన్ రావు అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా వారి కుటుంబాన్ని శుక్రవారం జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట మాజీ ఏఎంసి చైర్మన్ కోలుగూరి దామోదర్ రావు, వెలమ సంక్షేమ మండలి అధ్యక్షుడు అయిల్నేని సాగర్ రావు, దామోదర్రావు, శరత్ రావు, లక్ష్మణ్ రావు, వేణుగోపాల్ రావు, శ్రీధర్ రావు, సాగి రామారావు తదితరులున్నారు.

# హుజురాబాద్‌లో...అంబరాన్ని తాకిన దసరా వేడుకలు

**చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 3 :** హుజురాబాద్ పట్టణంతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో దసరా వేడుకలు అంబరాన్ని తాకాయి. గురువారం దసరా సందర్భంగా హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ హైస్కూల్ మైదానంలో రావణాసుర వధ కార్యక్రమాన్ని నిర్వహించారు. మునిసిపల్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమానికి విస్తృతమైన ఏర్పాట్లు చేశారు. వేద పండితుల ఆధ్వర్యంలో శమీ పూజ జరిగింది. ఒకరికొకరు జమ్మి ఆకు ఇచ్చి పుచ్చుకొని విజయదశమి శుభాకాంక్షలు చెప్పుకున్నారు. రావణాసుర వధ కార్యక్రమాన్ని చూసేందుకు వేలాదిగా జనం తరలివచ్చారు. ఈ సందర్భంగా జరిగిన సంస్కృతిక కార్యక్రమాలు



కట్టిపడేసాయి. ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఈ కార్యక్రమానికి కుటుంబ సభ్యులతో హాజరయ్యారు. ఆసుపత్రి ఏరియా, ట్రాఫిక్ జామ్ అయింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ కరుణాకర్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

**శభాష్ కమిషనర్**

హుజురాబాద్ పట్టణంలో ఇటీవల నిర్వహించిన సభ్యుల బతుకమ్మతోపాటు దసరా ఉత్సవాలను పూర్తిస్థాయిలో సక్సెస్ చేయడంలో స్థానిక మునిసిపల్ కమిషనర్ కే సమ్మయ్య కీలకంగా పనిచేశారు. దసరా సద్దుల బతుకమ్మ ఏర్పాటు కమిషనర్ సమ్మయ్య ఆధ్వర్యంలోనే జరిగాయి. సద్దుల బతుకమ్మకు హాజరయ్యే మహిళలకు,దసరాకు హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కాకుండా విస్తృతమైన ఏర్పాట్లు మునిసిపల్ సిబ్బంది సహకారంతో ఆయన చేశారు. రేయింబవళ్లు శ్రమించారు. అంతకుముందు గణేశా నిమజ్జన ఏర్పాట్లు కూడా చేయడంలో కమిషనర్ సక్సెస్ అయ్యారు. అలాగే 100 రోజుల ప్రణాళిక విజయవంతం చేశారు. నిర్మాణం కార్యక్రమాన్ని కూడా విజయవంతంగా ముందుకు తీసుకు వెళ్తున్నారు.ఒకవైపు రోజు వారి పారిశుద్ధ్య కార్యక్రమాలతో పాటు.. మరోవైపు పండుగల సందర్భంగా ఏర్పాట్లు, రోజువారి ఆఫీసు కార్యక్రమాల నిర్వహణ చేస్తున్నారు.మునిసిపల్ పాలక వర్గం లేకున్నప్పటికీ..దసరా బతుకమ్మ ఉత్సవాలను పూర్తిస్థాయిలో సక్సెస్ చేసిన కమిషనర్ సమ్మయ్యను అందరూ అభినందిస్తున్నారు.

# అనారోగ్యంతో పోలీసు జాగిలం డానీ మృతి

**-నివాళులర్పించిన కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 3 :**

కరీంనగర్ పోలీస్ శాఖలో సుదీర్ఘకాలం సేవలందించిన పోలీసు జాగిలం డానీ (10 సంవత్సరాలు) గురువారం అర్ధరాత్రి అనారోగ్యం కారణంగా మరణించింది. డానీ మృతి పట్ల కరీంనగర్ పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం ఐపీఎస్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసి, శుక్రవారం ఉదయం మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.డొబెర్మెన్ పిన్‌శ్చర్ (Doberman Pinscher) జాతికి చెందిన డానీ 2015 బ్యాచ్‌కు చెందినది. డానీ ట్రాకర్ జాగిలంగా ప్రత్యేక శిక్షణ పొంది, గత 10 సంవత్సరాలుగా కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో వివిధ కేసుల పరిష్కారంలో కీలక పాత్ర పోషించింది. ముఖ్యంగా దొంగతనాలు, హత్యల వంటి అనేక కేసుల్లో నిందితులను పట్టుకోవడంలో తన వంతు కృషి చేసింది.ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ శ్రీ గౌష్ ఆలం ఐపీఎస్ డానీ సేవలను కొనియాడారు. డానీ మృతి పట్ల కమిషనర్ కార్యాలయ సిబ్బందితో పాటు పలువురు ఉన్నతాధికారులు



మరియు సిబ్బంది తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఆర్మ్డ్ రిజర్వ్ పోలీసు కానిస్టేబుల్ టి. మురళి గత పదేళ్లుగా డానీకి హ్యాండ్లర్‌గా వ్యవహరించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీం రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్ జానిమియా, డాగ్ హ్యాండ్లెర్‌లు మురళి, రాజు, శంకర్, మహేందర్, కపిల్, రాజిరెడ్డి, రాజు లతో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# చేనేత పారిశ్రామిక అభివృద్ధికి గుంటక నర్సయ్య సేవలు మరువలేనివి

**-కరీంనగర్ లో ఘనంగా జయంతి వేడుకలు**

**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 3 :**

చేనేత ఉద్యమ పితామహుడు గుంటక నర్సయ్య పంతులు పద్మశాలి సమాజానికి, చేనేత ఉద్యమానికి, విద్యారంగానికి చేసిన సేవలు మరువలేనివని జిల్లా పద్మశాలి సంఘం గౌరవ అధ్యక్షులు వాసాల రమేష్, అధ్యక్షులు మెతుకు సత్యం, సంక్షేమ ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడు స్వర్గం మల్లేశం, పోపా జిల్లా అధ్యక్షుడు పోలు సత్యనారాయణ అన్నారు. కరీంనగర్ లోని పద్మశాలి సంక్షేమ ట్రస్ట్ ఆడిటోరియంలో జయంతి కన్వీనర్ డాక్టర్ సబ్బని లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో గుంటక నర్సయ్య పంతులు 123వ జయంతి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడుతూ గుంటక నర్సయ్య పంతులు నైజాం రాష్ట్ర పద్మశాలి కష్ట



నివారణ సంఘం ద్వారా వ్యట్టిచాకిరికి వ్యతిరేకంగా ఉద్యమం నడిపారన్నారు. ఆచార కొండా లక్ష్మణ్ బాపూజీని సమాజానికి పరిచయం చేసి ప్రజానాయకుడిగానిలబెట్టాడని అన్నారు. 1940- 46 లో తెలంగాణలోని పలు జిల్లాల్లో సభలు నిర్వహించి పద్మశాలి లను సంఘటితం చేసినాడన్నారు. అఖిలభారత పద్మశాలి యువజన సంఘం అధ్యక్షుడిగా రెండు పర్యాయాలు, అఖిలభారత పద్మశాలి సంఘం జాతీయ అధ్యక్షుడిగా సేవలు అందించాడని అన్నారు.వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ ఏర్పాటులో కీలకంగా వ్యవహరించి ట్రస్టు అధ్యక్షులుగా చాలాకాలం సేవలందించాలని కొనియాడారు.చేనేత సహకార ఉద్యమం స్థాపించి రాష్ట్రంలో ప్రతి సహకార సంఘం కోసం కృషి చేసినాడన్నారు.1946లో హైదరాబాదు లోని నారాయణగూడ పద్మశాలి భవన్ ఏర్పాటుకు కీలకపాత్ర పోషించి మొదటి దాతగా నిలిచాడన్నారు. అందులో పేద విద్యార్థులకు హాస్టల్ ఏర్పాటుకు కృషి చేశాడని, వేలాదిమంది పేద విద్యార్థులు అందులో చదువుకొని ఉన్నత స్థానాలను సాగించారని అన్నారు.కరీంనగర్ పద్మశాలి హాస్టల్ ఏర్పాటు కోసం కీలక పాత్ర పోషించాడని అన్నారు. హైదరాబాదులోని నల్లకుంటలో పద్మశాలి టౌన్షిప్ ఏర్పాటు చేశారని కొనియాడారు. వీరి సేవలు చేనేత సహకార సంఘానికి,పద్మశాలి సమాజానికి ఎంతగానో దోహపడినాయన్నారు. ఈ జయంతి వేడుకల్లో జయంతి వేడుకల కన్వీనర్, రిటైర్డ్ లెక్చరర్, డాక్టర్ సబ్బని లక్ష్మీనారాయణ, పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వోల్లాల కృష్ణహరి, మాజీ జెడ్పిటిసి ఇప్పనపల్లి సాంబయ్య, జిల్లా కోశాధికారి అల్ప భద్రయ్య,జిల్లా నాయకులు వంగర ఆంజనేయులు, దీకొండ లక్ష్మీనారాయణ, కట్ల సాయన్న, నందాల శివప్రసాద్, మెతుకు గోపికృష్ణ, గుట్ల సత్తయ్య, వాసం శివ నారాయణ, పాము రాజేశం తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు దసరా శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 03 :** ఎల్లారెడ్డిపేట మండలం కోరుట్లపేట గ్రామానికి చెందిన చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యంను తన ఇంట్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం కలిసి దసరా జంబి పెట్టి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యం స్థానిక సంస్థల ఎన్నికల గురించి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కొద్దిసేపు ముచ్చటించారు. తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపడుతున్న అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను గడపగడపకు వివరించి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో కష్టపడి అభ్యర్థులను గెలిపించు కోవాలని మండలంలోని 13 ఎంపీటీసీ స్థానాల్లో మెజార్టీ ఎంపిటిసి స్థానాలను గెలిపించుకున్నట్లయితే ఎంపీపీ పదవితో పాటు జెడ్పిటిసి సభ్యున్ని గెలిపించు కోవాలని కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని ఆయన సూచించారు.ఎమ్మెల్యే సత్యంను కలిసిన వారిలో ఏజిపి పసుల కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య రేవంత్ రెడ్డి మిత్రమండలి అధ్యక్షులు గూడ విజయ్ రెడ్డి, ఏఎంసి వైస్ ప్రెసిడెంట్ గుండాడి రాంరెడ్డి, ఏఎంసి డైరెక్టర్లు మెండే శ్రీనివాస్ యాదవ్, సూడిది రాజేందర్,మాజీ సర్పంచులు ముక్క శంకర్, రవీందర్ గుప్తా, మేడిపల్లి దేవానందం,కదిరి శ్రీనివాస్ గౌడ్, గొల్లపల్లి మల్లేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్రెడ్డి,జర్నలిస్టులు పెంటం శ్రీనివాస్ యమగొండ పద్మా రెడ్డిలు ఉన్నారు.

# వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం

**-ఆర్ఎస్ఎస్ విభాగ్ సహా వ్యవస్థ ప్రముక్ దావులూరి జీ మురళి జి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 3 :** వ్యక్తి నిర్మాణం ద్వారా దేశ నిర్మాణం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని ఆర్ఎస్ఎస్ విభాగ్ సహ వ్యవస్థ ప్రముఖ దావులూరి మురళీధర్ జి పేర్కొన్నారు. ఆర్ఎస్ఎస్ వందేళ్ల స్థాపన ఉత్సవాలలో భాగంగా ఆర్. ఎస్. ఎస్. టవర్ సర్కిల్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక రాందేవ్ బాబా మందిర్ లో విజయదశమి ఉత్సవం జరిగింది.ఈ కార్యక్రమానికి ప్రధాన వక్తగా హాజరైన ఆయన మాట్లాడుతూ 1925లో ప్రారంభమై నేడు దేశవ్యాప్తంగా విస్తృత శాఖలతో, విభిన్న రంగాలలో దేశభక్తి పూరిత, హిందుత్వ ఆధార సంస్థలతో ప్రపంచంలోని అనేక దేశాలలో పనిచేస్తుందని చెప్పారు, హిందువులలో ఐక్యతను శాఖ ఆధారంగా సంఘము పెంపొందిస్తుందని పేర్కొన్నారు, హిందుత్వం జీవన విధానం, విశ్వశాంతికి ఆధారం, ప్రపంచంలోని వివిధ మతాలను సమన్వయపరిచే సనాతన జీవన విలువలు హిందుత్వంలో ఉన్నాయని వివరించారు. దేశ అభివృద్ధి కొరకు హిందువులు పంచ పరివర్తన కోసం పాటుపడాలని సూచించారు. సామాజిక సమరసత,కుటుంబ జీవన విలువలు, స్వ ఆధారిత జీవనం మరియు పర్యావరణ పరిరక్షణ,పౌర విధులు ప్రతి ఒక్కరి కుటుంబంలో పాటించబడాలని అన్నారు. ఆర్ఎస్ఎస్ జన్మ శతాబ్దిలో భాగంగా రాబోయే రోజులలో ఇంటింటి జనజాగరణ చేపట్టబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా.. జోహార్ మాల్ రాందేవ్ సేవా సమితి అధ్యక్షులు, పుర ప్రముఖులు కార్యకర్తలు , స్వయంసేవకులు పాల్గొన్నారు.

# గాంధీ జయంతి రోజున..మందు మటన్ ఫుల్లు..





**చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 3 :** గాంధీ జయంతి రోజునే గురువారం దసరా వచ్చింది. అసలే దసరా జనం ఆగుతారా? మద్యం, మటన్ ఏరులై పారింది. నిజానికి గాంధీ జయంతి రోజున జీవహింస చేయరాదని మునిసిపల్ అధికారులు సర్క్యులర్ కూడా విడుదల చేశారు. అలాగే ఎక్సైజ్ అధికారులు మద్యం విక్రయించొద్దని మద్యం దుకాణాలను సీజ్ చేశారు. కానీ మందు బాబులను దృష్టిలో పెట్టుకొని మద్యం దుకాణాల యజమానులు ముందు జాగ్రత్త పడ్డారు. తమ స్టాక్ అంతా బ్లాక్ మార్కెట్ కు తరలించారు. మద్యం దుకాణాల వద్ద విచ్చలవిడిగా మద్యం విక్రయించినట్లు తెలుస్తోంది. గాంధీ జయంతి అయినందున.. ఎక్కువ రేట్లకు మద్యం దుకాణాల యజమానులు మద్యం విక్రయించినట్లు తెలుస్తోంది. దీంతో అధిక లాభాలను అర్జించారు. అయితే స్థానిక ఎక్సైజ్ పోలీసు అధికారుల అండతోనే ఈ వ్యవహారం జరిగినట్టుగా పలువురు చెప్తున్నారు. కానీ పోలీసులు మాత్రం మద్యంతో తమకు సంబంధం లేదని చెప్తున్నట్టు తెలుస్తోంది. మద్యం సిండికేట్ కు ఎక్సైజ్ అధికారులు పూర్తిస్థాయిలో అన్ కండిషనల్ సపోర్ట్ ఇస్తున్నట్టు ప్రచారం జరుగుతోంది. సిండికేట్ పెద్దలు ఎక్సైజ్ అధికారులను ముచ్చిక చేసుకుని మరీ అక్రమాలకు పాల్పడుతున్నారు. వారిని అడిగే నాథుడే కరువయ్యాడు. "మా ఇష్టం మమ్మల్ని ఎవరు ఏం చేయలేరు.. మేము ప్రభుత్వానికి జవాబుదారీ కాదు.. మమ్మల్ని ఏమీ పీకలేరు" అన్నట్టుగా ఇటు సిండికేట్ అటు ఎక్సైజ్ అధికారుల ప్రవర్తన ఉన్నట్టు విమర్శలు వస్తున్నాయి. అలాగే ప్రతి వాడలోను జీవహింస జరిగింది. జీవహింసను అరికట్టడంలోనూ అధికారులు విఫలమయ్యారు. మామూలు రోజుల్లోనే కోట్లాది రూపాయల మద్యం అమ్మకాలు, టన్నులకొద్దీ మటన్ విక్రయాలు జరుగుతాయి. అలాంటప్పుడు దసరా సందర్భంలో ఎవరు ఆగుతారు? అని పలువురు చర్చించుకోవడం కనిపించింది.

# గోదావరి చెంతకు చేరిన దుర్గాదేవి అమ్మవారు





**-కన్నుల పండగగా మహిశాసుర మర్దనం**
**-ఆడంబరంగా అమ్మవారి శోభాయాత్ర**
**-యాత్రలో పాల్గొన్న మహిళలు,భక్తులు**







**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అక్టోబర్ (03) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామాపుర్, ఫకిర్ కోండాపుర్, వేములకుర్తి,బర్దిపుర్, ములరాంపుర్,ఎర్దండి, కోమటి కోండాపుర్,వర్షకోండ,డబ్బ,అమ్మకపెట్, ఇబ్రహింపట్నం,ఎర్రపుర్,కేశాపుర్,కోజన్ కోత్తుర్ గ్రామలలో గురువారం దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన దుర్గాదేవి అమ్మవారి మహిషాసుర మర్దన కార్యక్రమంలో భాగంగా అమ్మవారు మహిషాసుర మర్దనిగా భక్తులు దర్శనం ఇచ్చారు. ఈమేరకు ఉత్సవ కమిటీ సభ్యులు అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేక వాహనంలో ఏర్పాటు చేసి శోభాయాత్ర నిర్వహించారు. శోభయాత్రలో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. గ్రామాలలోని ప్రధాన వీధులలో అమ్మవారి శోభాయాత్ర దర్గా మహిళలు భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం ఏర్పాటు చేసిన మహిషాసురుని అమ్మవారు మర్దనం చేయగా విజయదశమి వేడుకలకు నిర్వహించుకున్నారు. ఆయా గ్రామాలలోని చెరువులలో, గోదావరి నదులలో అమ్మవారి నిమజ్జనం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి ఆలయంలో

# విజయదశమి వేడుకలు



**చురకలు విలేకరి,మెట్‌పల్లి,అక్టోబర్ 3 :** మెట్‌పల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో గురవారం విజయ దశమి వేడుకలు ఘణంగ జరిగాయి. ఈసందర్భంగా అలయ వ్యవస్థపకులు మాజీ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు,ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ లు పాల్గొన్ని శమి వృక్షం కు,అలయం లో ప్రత్యేక పుజలు నిర్వహించారు. అనతరం జంబి కోట్టీ విజయదశమి బంగారం అందిచుకోని అలాయి బిలాయి తోసుకోన్నరు. అనంతరం అలయకమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే, అలయ వ్యవస్థ పలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దోమ్మటీ ప్రవీణ్, కార్యనిర్వహణ అధ్యక్షుడు గంగుల వివేక్,అలయ గురుస్వామి మంత్రి అంజయ్య, ఉపాధ్యక్షులు అంకతి భరత్ కుమార్, కోశాధికారి బండారి మారుతి,కార్యదర్శి ఉజ్జగిరి శ్రీనివాస్, సహయ కార్యదర్శి చిలమంతుల శివ,చెపురి రాము,పడిగెల నరేంధర్,కాటిపెల్లి అదిరెడ్డి,అవుట్ల లక్ష్మణ్, నోముల లక్ష్మరెడ్డి,జెడి సుమన్ ,అర్చకులు అశోక్ శర్మ,శుక్లాసాగర్ శర్మ,కోటగిరి గంగశ్రీనివాస్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## కరీంనగర్ పోలీస్ కమీషనరేట్‌లో

# గాంధీ జయంతి వేడుకల ఘన నిర్వహణ




**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 3 :** కరీంనగర్ పోలీస్ కమీషనరేట్ కార్యాలయంలో గురువారంనాడు జాతిపిత మహాత్మ గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమీషనరేట్ కార్యాలయంలోని పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ భీం రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముందుగా అడిషనల్ డీసీపీ భీం రావు,మహాత్మ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భం గా డీసీపీ మాట్లాడుతూ,సత్యం,అహింస మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం సాధించడంలో గాంధీజీ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. అనేక దేశాలు నేటికీ ఆయన మార్గాలను అనుసరిస్తున్నాయని తెలిపారు. మనం కూడా మహాత్మ గాంధీ ఆశయాలను పాటిస్తూ, వాటిని ముందు తరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమం లో రిజర్వు ఇన్స్పెక్టర్ జానిమియాతో పాటు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.